గోలకొండ పత్రిక

1-3515

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M 2165

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ శు॥ ౨ శనివారము. (౩౦ జులై ౧౯౨౭) { సంచిక ౨౫

"బిజిలీ" సంపాదనము

ఒక కథ

(శ్రీ [illegible]రావుగారు)

౧

సుగుణభూషణరావే పనిచేసిన పలుకొన్న రోజుల చేయవలయునను పట్టుదల కలవాడగుటచే, ముఖ్యమాటి యుద్యోగము అయింటి యజమానుని దర్శించెను. ఏబది రెండు రూపాయలకే బేరము కుదుర్చవలసినదిగా గోరినప్పుడు గృహాధికారి నవ్వెను, ఇట్లు పలికెను.

"నిశ్చయముగా ఇట్లు వీలుకాదండి. రొక్కము డెబ్బది రెండు రూపాయలు ముందట చెల్లించవలసియే యుండును. ఇదియే కనిష్ఠ మొత్తము. దానికి నూరు రూపాయలు రావలసియుండును. నేటియుదయమె ఎంబది నూరురూపాయ లిచ్చుటకు సిద్ధపడినాడు. వ్యవహారపద్ధతి ఆలోచించినయెడల నేనా మొత్తమును గ్రహించి బేరము ముగింపవలసినదే గదా? మీరు నవ్వు మాటాడుదనుక ఇంకొకరికియ్యనని సుభద్రమ్మగారికి వాగ్దానము చేసితిని. మీరు తీసుకొన్న యెడల ఆలోచించుడి. ఇంతకంటె నేనేమియు చేయజాలను."

అయిదువది రూపాయలు ఎచ్చటనైనా బదులు పుచ్చుకొనవలయునని చూచెనుగాని వానికన్న హెచ్చు లెవరును సుఖస్థితియందున్నవారు కారు. ప్రతాపరావొక్కడే తనకిచ్చి పుచ్చుకొనుటకు దగినవాడు. తనకా ద్రవ్యాలయములో జీతము బాకీయున్నప్పుడు మొదటిసారి బదులడిగి పుచ్చుకొనుట అతనికి రుచించదు.

అప్పుడు బిజిలీనమ్మి నాలోచనపొసగెను. దానిని విక్రయించిన నిబ్బది రూపాయలకంటె హెచ్చు రాగలదని యూతనికిట్టి నమ్మకముండెను. అయితే ప్రతాపుడు దానిని యెవరికైన విక్రయించవలదని పలికియుండెను. ఆ రూపమే నది యూతడు దాచిన ధనము. [illegible] [illegible]

[illegible]

"మేక దా! అయితే ఒకసారి చూచినయెడల సుభద్ర బిజిలీని ప్రేమించునని యతనియభిప్రాయము. బిజిలీని ప్రేమించనివా రెవరుగలరు!

ఏబదిరెండు రూపాయలు గైకొనవలయునని యా యింటియజమానునకు మధ్యాహ్నము కబురంపెను. ఆయింటినిగూర్చిన బేరమున కవకాశములేదని యూతడు ప్రత్యుత్తర మంపెను.

తరువాత సుభద్రను చూచుట కాతనికి ధైర్యము లేకుండెను. కొన్ని దినములవరకు ఉత్తరమయినను వ్రాయలేదు. ఒకసారి వెళ్లినప్పుడు ఆమె పోదరునితో దీర్ఘ సంభాషణ జరిగెను కాని సుభద్ర దర్శనమియ్యనేలేదు.

దినములు గడచిన కొలది, సుభద్ర తన్ను విస్మరించి యుండునని నమ్ముటకు గారణము లాతనికి దోచెను. నిక్కముగా జాలిని గూర్చి రెండ్వర్థ మయిన సద్భావ చిహ్నము లామె చూపలేదు.

అనేక పారులు టెలిఫోను ద్వారా ఆమెతో మాటాడ యత్నించెను. లాభములేక పోయెను. చివరకు ఒకనాడు టెలిఫోను వద్దికిరాగా "సుభద్రా! బిజిలీని విక్రయించ నున్నాను" అని చెప్పగలిగెను.

"అహా! నిజముగానే?" అనియామె దీర్ఘముగ పలికెను.

"అవును. రాష్ట్రప్రధాని కార్యాలయము నుండి ఇరవుడను నన్నుబంపుచున్నారు. కొంతకాలము వరకు ఇచ్చటికిరాను. ఈ లోపల కొలము నాయింటికి రమ్మన్నావా?"

"నేనైతే మా బంధువుల యింటికి వెళ్లుచున్నాను. మీరు రావద్దు."

ఆమె మాటలు పూర్వమువలె ప్రేమలోలయమై యుండుటలేదు. అయినను ఈ సంభాషణ కొంతయు త్సాహము నాతనికి గలిగించెను. వెంటనే గడ్డలు ధరించి, బయలుదేరెను. బయటికి వచ్చి కొంచెమాగి చిరునవ్వు నవ్వెను. తరువాత ఈలవేసెను. వెంటనే ఆశ్చర్యముగా చూచుచు బిజిలీ పరుగెత్తుకొని వచ్చెను. ప్రతి దినపు అలవాటు ప్రకారము వాహ్యాళికై యూతని గమనించెను.

పేట కుక్కలకై బిజిలీ చెవులు నిక్కించి, తోక నిగిడించి ముందుముందే పరుగెత్తును. ఈల వేయగనే, తిరిగి యూతని కాళ్లవద్దికి వచ్చి చేరును. సుభద్ర మందిరము ప్రవేశింపక మునుపే, సుగుణభూషణరావు తన చేతిలోని బెత్తము క్రిందపెట్టి దాని మెడకు గొలుసు తగిలించెను. క్రిందబడ్డ బెత్తమును నోటకరచి కొని యూతని వెంబడింప సాగెను.

ఇట్టి సమయమునందే విహారాలోనికి నిలుచుండి యున్న సుభద్ర ప్రథమ పర్యాయము బిజిలీని చూచెను. అతడు గొలుసుతో నిలచగా బిజిలీ యూతని మీది కెగురుచు చుండుటను జూచి యామె మందహాసము చేసెను. అతడు దానిని చేతులలో నెత్తి ముసుగైన తెల్లని సమూహము గల దాని వీపుపై మెల్లగ దట్టెను. దాని నమ్ముటకు నిశ్చయించి కొంటినని యూతడు సుభద్రతో నుడివియుండెను. గాని యమ్మగలుగునన్న నమ్మిక యూతనికి లేకుండెను.

సుగుణభూషణరావు కంఠకాతరత మనస్సుతో బిజిలీ ముందుముందు లాగుచుండగా మెట్లు నడచుచు లోన ప్రవేశించెను. సుగుణునకు బిజిలీని జూపగానే, బిజిలీ ముందరి కాళ్లెత్తియున్న సమూహమును సుభద్ర తన చేతులతో గైకొని, తనవ్వుడు హస్తముతో దాని మస్తకమును దట్టెను. ఆ గుమ్మము బిజిలీపై కన్న దృష్టి మరచి, ఏకసిత వదనముతో సుగుణున కావ్యాన మిచ్చెను.

"ఎన్నిక దినము మయ్యపేట వెళ్లియుంటిమి. ఎవరో మన యింటిలో ప్రవేశించినారు. అప్పుట నాన్నివిలువ కలదినను పెరికిపోవు చున్నది. ఒకటి రెండు నెలల క్రిందట నేయి రూపాయలడిగిన యింటి ఇప్పుడెంతో యెక్కువ ధరలకు విక్రయింప బడుచున్నది."

సుభద్రా! నాకది తెలియును. అట్టి పిచ్చిపని చేసినందులకు నాకెంతో చింత గానున్నది. దురదృష్టవశమున ప్రతాపుని కృప్పడే పైకము తొందర కలుగ జేసినాడు. అతడింకను రెండు మూడు దినము లాలస్యముగా వచ్చియున్నచో నుండినయెడల ఆయింటిని మనము కొని యుందుము.

"ఏమది!"—సుభద్ర వికటముగా ప్రశ్నించెను

"నాకు తెలియును. నన్ను చీవాట్లు పెట్టుము. కేవలము బ్యాంకుడనే అదియొక మాయనిధి అంత తెలిసెను చాల కాలము నుండి దాని కన్నను, బిజిలీ వంటి నుండి జాతకక్కాను సంపాదించుటకు గనుక నాల్గు పదుంబడివేలను నీకు తెలిసియేయున్నది అట్టి దానిని గొనుటకు తప్పకుండ కావలెనని పోయితిని, ప్రభాపుడు చాలమంది వారు వాసివద్దనున్న రూకల నా కేమిచ్చుటకును సందేహించరు. అట్లాగున బిజిలిని నా వద్దకు తెచ్చినప్పుడు, దానిని గొనకుండ మనసు నిలువలేక పోయితిని అయితే దానినిప్పుడేమి చేయుటకు తోచకపడు చున్నాను ఇక—ఇక—ఒకటి రెండు దినములలో మనకిద్దరికి గూడ లభింపగలదు"

అవసారా పిడలో నాపలపై సుభద్ర ముద్దుగుమ్మగ మోకరిల్లి పరిపించెను అతని పైవాలి ముద్దుగొన నామె మనస్సు వ్యగ్రముగా నుండెను కాని యామె యట్లు చేయలేదు.

ఆమె స్థిరచిత్తమును ప్రకటించుచు నిట్లుపలికెను:—

"మనోహరా! మీరట్లు పరితాప పడుచున్నారో, నాకు తెలియును మీది చాలమెత్తని హృదయము. ప్రతాపరావు మీ మిత్రుడని నాకు తెలియును అయినను, దస్తకధను వివరించుచు మీ వద్దకు ఎవరు వచ్చినను మీరు సొమ్మిచ్చుటకు వెనుకతీయరు మీ సౌఖ్యము కొరకు ప్రయత్నించుచున్నను పలే. ఎంతటి కష్టములనుండి విముక్తి చెందింపవలెనని తోచి నరకుల జీవితమును కొంత సుఖవంతము. అది యొక సుగుణమే, మీరప్పుడు నాకు ధీమంతులే. ఆలోచన ప్రకారము చేయుటకు పూనుకొంటిరి "కాని మనమేదియు చేయలేక పోయెదమని నాలుగు దినములు తెలియును. పిల్లలు కొంత యవస్థకై కొనసాగుచున్నారు. ఇంక మాసములలో మన వద్ద నుండి రూపాయలుండవు కలవు అప్పుడు కొన్ని దినములు బిజిలి నమ్మకముగా తెలిసిన మనవద్ద నూరు రూపాయలు కొదువ మొత్తముగా నుండగలవు అంతయు తమకు మేలుకొని సంపాదించియున్నచో, మన మొక యింటిని గొనగలము మాత్రమే గాక సంతోషమునకు మార్గము చేయవలెనని మొదట నిట్టి ప్రయత్నముకల్ల ప్రయోజన మెంతమాత్రమును లేదు"

"ఓ! మనము చేయగలదు ప్రధాని గారు నన్నొక పనిమీద పంపుచున్నారు అందువల్ల నాకు కొంత లాభము మాయజమానుడు పంపి యుచ్చుచున్నాడు. అట్లయినచో—" మనస్సులోనిమాట ఆప్రయత్నముగ బయటికివచ్చెను—"మనము బిజిలీ నమ్మవలసిన యగత్యమే యుండదు."

తిరిగి సుభద్ర ప్రేమ పురస్సరముగ మందహాసముచేసి తనకోళ్ళవద్ద హాయిగ పరుండియున్న బిజిలిని వీక్షించెను

"ఎట్లాగయినా దాని నమ్మకుండుట మంచిది విలువ, ఇతర విషయములతో అక్కరలేదు సొమ్ము కావలెనని యుండును మాతండ్రిగారు నా కరణముగానిచ్చు దానితో సైతము కొనవలసిన వస్తువులనేకములు గలవు" అని యామె వక్కాణించెను.

"అట్లయిన ... ..." ... దానిని ... మొదట్లో ... కలవు ... ఉండదు ... తెలిసెను

... ప్రతాపరావు ... ప్రతాపరావు ... పెద్దకు ... చెప్పి ... ప్రధానిగారికి లేదు ... బుధవారము ... బయలుదేరవలసి యున్నదని యరుణారావుగారు! సుభద్ర పుట్టిన మూడు నెల్లల గడువుపాటి పోయినది అప్పుడు దానిని లెక్క క్రింద బ్యాంకులో సరిగా నెనుబది రూపాయలే యుండెను. ఇక బిజిలీ నమ్మక తప్పదు.

యజమాని కార్యముపై గ్రామాంతరము వెడలుచున్న ప్రసాద్ జీజీని ప్రతాపరావు పద్దకు గొంపోయెను తన్ను భాగ్యవంతునిగా చేయు నొకానొక వ్యవహారము కొరకు, ధనము సేకరింప నాతడప్పుడే వచ్చి యుండెను, అతడు దానుజొంచిన విక్కులను గూర్చి సుభద్రయు విచారించెను

"అయ్యో! నాకమిగుల విచారముగానున్నది" అని సుభద్రకు కెదరాటు కలిగించుటకు గారణ భూతుడ గాజాలను. బిజిలిని దరిగి తీసుకొని, నిసొమ్ము నిచ్చుటకు నాయభిలాషము నీవిచ్చిన యాతనది రూపాయలు, నన్ను భాగ్యవంతునిగాజేయు వ్యవహారము నకు నాకు దారి జూపినది నేనెన్నటికిని నీమేలు మరవను. సాధ్యమయినంత త్వరలో నీసొమ్మిచ్చి వేయుటకు ప్రయత్నించెదను. అయితే ఇప్పుడు నావలన గాదు బిజిలిని నావద్ద వదలుము నీవు దానిమీదనే కేసు

గ్రామమున బిజిలి పుట్టింది. నీవు దానిని చక్కగా పెంచి, నాకు స్నేహితుడవని నిరూపించుము. దానిని కష్టపెట్టకుండ చూచు భారము నీది. నాకు చాల విచారముగా నున్నది. నీకేదో విధముగ సహాయము చేయుటకు కోరుచున్నాను ” అని ప్రకాశరావు పలికెను.

తరువాత బిజిలి ,, సుగుణ కాల” లో నున్నట్లు ప్రకాశరావు సుగుణ భూషణునకు ఉత్తరము వ్రాసెను.

సుగుణకాలనుండి బిజిలి యింటికి వచ్చినప్పుడు, అతని జూచి బిజిలి మిగుల ఆనందించెను. దాని యొక్క ఆనందమును జూచి, దానినమ్మి వేయరాదని యాతని కనిపించెను. కాని యిప్పుడో దాని నమ్మక తప్పదు. ఇంక వేరు మార్గమే లేదు. ఎవ్వరు కొందురాయని యాతడాలోచింప సాగెను. దాని తెలివి తేటలను, గుణగణములను గ్రహింపగలుగు వారికే దానినమ్మ వలయును. కాని ఎవరికి పడితే వారికే యివ్వదగినది గాదని యాతడు నిశ్చయించు కొనెను.

అతడింకను కార్యాలయములో బనిచేయు చుండగా సుభద్రవద్దనుండి వార్త వచ్చెను. తాను పెట్టిన మూడు నెలల గడువు ముగిసినట్లును, తాను మరియొక యింటిని జూచినట్లును, ఇదివరకు పోగొట్టుకొనిన దానికంటె నిది మేలైనదయినట్లును వార్త యుండెను.

ఆసాయంత్రము మాతడ్రిపయు కాలిని దర్శనము చేసికొనెను. అతడిట్లు పలుకరించెను:—

,,మీరా ఆవును విక్రయింప గలిగినయెడల, మీ రెవ్వరిదయిన ప్రాత బండినిగాని, పారసీకదేశపు బిల్లినిగాని, గోరు వంకనుగాని, కొనకుండ నుండిన యెడల, మూడు రూపాయల పంచికయుతో సువమా యింటిని గొనవచ్చును.”

“శక్తి పనియేమియు చేయుటలేదు. బిజిలి నమ్మి వేసెదను.”

,,అట్లయిన నో, ఉదయమునసే వచ్చిన రెండవ మాయన్న యుక్తితో యింటిని జూచి వత్తము.

,,సరే”

మరునాడు వారు మువ్వురు మల్లేపేటకు బో వునంతలోనె బిజిలిని నాతడమ్మియుండలేదు. అది యేమో, అతని కొటకింటియొద్ద సగర్వముగ నెదురు చూచుచుండెను. వారు చూచిన గృహము వారి అభిలాషమున కనుకూలముగా నుండెను. పరిసరములు గూడ మిగుల సులభముగ నుండెను. సుభద్ర యింటిని నాల్గవసారి పరీక్షించుచుండగా, సుగుణుడా యింటి యజమానుని నొక ప్రక్కకు గొంపోయెను.

,,ఎనుబది రూపాయలకేమందువు?”

,,రాదండి. వందరూపాయలు ఒక్క పైస గూడ తక్కువ కొనరాదు. నాకా సొమ్ము ఎక్కువైన ను రాగలదు”

,,ఇదిగో! మాడు నా వద్ద నిప్పుడు ఎనుబది రూపాయలు గొక్కము చెల్లించు దేశపు నుండి జాలీ సొక్కముండున్నది. దానిని యిరువది రూపాయలకు గొన్నాను. కాని యది ద్విగుణముగా నైనను విలువ చేయును. సర్వశుభ లక్షణములు గలది. మీరు సుక్క ను పెంచుట యందభిరుచి గలదా?”

అప్పుడు కొన పెట్టిన సొమ్ము కనిపించనివాగా [illegible] నలుబది రూపాయల విలువ చేయునని [illegible] [illegible] [illegible] [illegible]

బిజిలి ,,అయ్యో!” పిల్లల జాబట పచ్చికను గాలిని యిష్టము లేదు. ఎవరో యొకరి కొనిపించి, దాని పొట్టబుద్ధిని గ్రహింపజేయుటకు. సుభద్ర యిప్పుడు వారి వైపునకు చూచుచుండెను

,,ఇదిగో చూడు! ఒకసారి చిన్న కుక్కను జూచుము. నిజముగా పది నలుబది రూపాయల విలువ గలదే. ఆ సంగతి కుక్కలయందు ప్రీతి గలవాడెవ్వడయినను చెప్పగలడు. కాని యీ యింటిని గొనుటకు దానిని సరాసరి నమ్మి వేయవలసివచ్చినది. ఓకారి పారి వచ్చి చూచిన బాగుండెగలదు. అప్పుడు నీవే దాని విలువను గ్రహింపగలవు. నీకు తృప్తికరముగా నున్న యెడల, ఈ రాత్రియే దస్తావేజు వ్రాసికొందము.”

,,మీరు చెప్పిన పద్ధతి బాగున్నదండి దానిని జూచుటకు నాకేట్టి యభ్యంతరము లేదు.” అని యింటివాడు పలికెను.

,,సుభద్రా! ఈతడు బిజిలిని జూచుటకు వచ్చుచున్నాడు. ఈతడు దానిని గొనవచ్చును. అప్పుడు మన మీ యింటిని దీసికొనవచ్చును ” అని సుగుణుడు వివరించెను.

కాని బిజిలిని మాత్రము ఆ యింటి వాడు తన్ను గొనుట యిష్టము లేనట్లు గనబడెను. ఏలయన, ఏదో యొక అనిర్వచనీయమైన కారణమున లేక ఏదో గ్రహణ శక్తి యుండుటచే దానివలన, బిజిలికా యింటి యజమానుని జూడగనే యసహ్య భావము కలిగెను. ఒకవేళ ఎన్నిరూ గంటలనుండి యాతురతతో వేచియున్నందున దాని దృష్టియంతయు సుగుణ భూషణు నిపైనే యున్నది కాబోలు, ఏమైతేనేమి యా యింటి యజమాని దాని పేరు దట్టిపోయెరి, సుగుణుడు దానిని బిలువకముందే, తన కోరలు చూపెను.

,,ఓహో! కోపేదేలుచు లె నున్న దే. నేను దీనిని గొనిన తరువాత నట్లు చేయుదునే ఏమి? దాని శుభలక్షణములు?” అని యాతడు పలికెను.

ఎంతో ఆయుష్షతో దాని కొన్ని ప్రత్యేక సుగుణములను సుగుణుడు చూపసాగెను. ఇది మంచి జాతి కుక్కయని ఎవరయినను చెప్పగలుగుదురు.

,,సరే! సుగుణకాలా నిర్వాహకుని పిల్చెదను బిలిపించెదను”

ఇంటి యజమాని సమ్మతించెను. సుభద్రయు వారును బయలు దేరిరి. తాము బండితో ప్రతి దినము దుకాణ పోటునను, ఉద్యానవనములోని దోటునను దనతో రమ్మని బిజిలి ప్రార్థింప సాగెను. తనవెంట రమ్మని నిర్బంధించుచుండెను. మొరుగసాగెను. కాళ్లకడ్డము రాదొడగెను.

అదివారితో బాటింటిలో ప్రవేశించెను. శ్రీ ఎ ప్రాదుగునను తన భాషలో తనవెంట దోటలోనికి రమ్మని సుగుణుని ప్రార్థించుచునే యుండెను.

వీరిట్లు మాటాడు చుండగనే ,,దొరవారు అటుపోవుచుండిరి. ,,అదిగో జాక్సన్ దొరవారి నడుగుము. వారు దానివిలువ చెప్పగలరు. వారికి కుక్కల విషయము బాగుగా తెలియును. అయ్యా! మా బిజిలి యెంత విలువ చేయునో ఈతడు తెలిసికొన గోరుచున్నాడు కుక్కనుగూడ పరీక్షించుడు. సరసమైన ధర చెప్పుడు.” అని సుగుణుడు పలికెను.

జాక్సన్ దొరవారు కొద్ది మాటలవారు. పలు [illegible] కుక్కలను ప్రదర్శించి ప్రసిద్ధి కెక్కిన వారు. దానిని జూడగానే అతడుకొరమ సాదరముగ [illegible] సులభముగా [illegible] సాగెను

సుగుణుడొక్కడే తన స్నేహితుడయినట్లుతని వైపు కే దీనముగా జూచి, తరువాత పరీక్షకునకు నయ్యెను. జాక్సన్ దొరవారు దాని కొన్ని ప్రత్యేక సుగుణములు మొదలగునవి చక్కగ బరీక్షించెను.

,,ఎవరయినను దీనికి నలుబదియైదు రూపాయ లకు గొన్నయెడల అదృష్టవంతుడే. కుక్కలవిషయము తెలిసినవాడు ఎనుబది రూపాయలు కుంచి చేరమని చెప్పగలడు. నూరు రూపాయలుగూడ విలువ చేయవచ్చును.” జాక్సన్ దొరవారు తన యభిప్రాయము ను విశదీకరించెను.

,,అంత విలువ చేయునని నాకు దోచదు. నాకు శాస్త్రమందు ప్రావీణ్యమయిన స్నేహితుడు గలడు. దీని నొకసారి చూడ వలసినదిగా వానితో చెప్పెదను ఇది విలువగల కుక్కయే యని యాతడభిప్రాయ పడినయెడల, మీకు ఇరువది రూపాయ లిచ్చెదను.” అని గృహ యజమాని సుగుణునితో ననెను.

జాక్సన్ దొరయాతని వైపు ఒక కోరచూపును ప్రసరించెను. బిజిలి మధ్యమధ్య సుగుణుని దన వెంట దీసికొని పోవుటకు ప్రయత్నించుచునే యుండెను జాక్సన్ దొరవారది గనిపెట్టి,

,,నీకేమో చూపుట కదిగోరు చున్నటులున్నది. అదియేమో మాదివచ్చిన సుదిది”—అనిపలికి కన్ను గొట్టెను.

అయింటి వానితో బిజిలి నమ్మనని సుగుణుడు చెప్ప దలంచెను. అతనున్యూలి జూచిన అతని కయిష్టము కలిగెను, అట్టివాని దగ్గరకు బిజిలి యుండుటా తనికి సరిపడ లేదు. అయితే నూరు రూపాయలు ప్రోగుచేయుచెట్లు, లేదా, ఈయింటిని గూడ వదలుకొన వలయును. ఒకవేళ సుభద్రను కూడాను.

తన నిశ్చయమును కొంచెము మాపుటకు జాక్సన్ దొర వారితో నాతడు తోటలోనికి బయలుదేరెను. బిజిలి ముందుకు త్రోవ చూపుచుండెను.

,,అయ్యా! నలుబది రూపాయలకు బిజిలి మీరు కొనెదరా?” అని సుగుణుడడిగెను,

,,ఓయీ! కొంచెమాగుము. దాని నమ్మవలసిన నవసరమెంత మాత్రము లేకపోవునేమో.”

వారుతిరిగి యింటిలోనికి ప్రవేశించి నప్పుడు సుగుణుడు బిజిలి నమ్మనని నిశ్చయించు కొనెను. ఈ విషయము స్పష్టముగా యింటివానితో చెప్పివేసెను.

,,ఏమిటండి?”—అని సుభద్ర ప్రశ్నించెను.

,,ఇదిగో! నూరు రూపాయలను బ్యాంకు చెక్కు. మేమాయింటిని దీసికొనుటలో సందేహము లేదు. శీఘ్రముగా కాగిత పత్రములను వ్రాయింపుము” అని సుగుణ భూషణరావు వివరించెను.

,,బిజిలి నమ్మలేదు కదా?” అని సుభద్ర యడిగెను.

ఆమెవైపు ఆశ్చర్యముతో చూచి ,,లేదు, నీవు గూడ నిష్టములేదు కదా” అని యడిగెను.

,,లేదు. లేదు. దాని నమ్మకూడ దనిన బాగుండునని తలంచు చున్నాను. మనోహరా, నేను మీరెంత మిగుల వికటముగా ప్రవర్తించినాను. అయినను దాని నమ్ముటకు నాకు మనసు పుట్టుటలేదు ఇంటి కొఱకు ఇంకొక సంవత్సర మయినను వేచి యుండినను గాని మిమ్ముల నట్లు చేయ నియ్యను. దానిని మీరమ్మి యుండినచో, మీ కార్యము నెన్నటికిని మన్నించక యుండెడిదానను

సుగుణుడు కొంతో బరువు దీసివేసి నటులయ్యెను. బిజిలియొక సుభద్రను గూడనిష్టపడి. ఇకనది తను వద్దనే యుండ కోరుచుండే గలదు! ,,బిజిలిని జూచుచుండగా నదియేమో [illegible]

సుభద్రను వెంటనొని, విజలి సర్వస్వముతో బాజియున్నవలె బలిసిన ఏ బొమ్మ కూనలతో బిగుకొని యున్న చోటునకు దీసికొని పోయెను.

"సుభద్రా! విజలి పరిత్యాగమును జూడుము. మన యింటిని కొన్నది విజలియే సుమా. జాక్సన్ దొర గారు అయిన కూనలను గొనియున్నారు. వాని విలువ క్రిందట వాకిడిచ్చినదే. ఆస్తూరా రూపాయల చెక్కు నిచ్చిన యొక్క ట ప్రతిష్ఠ నాశ. వాగ్రదానమైన ప్రతాపన శిక్షించెను. వారు కలిగిన కష్టముల కలిదు మ్రగుట పడితోప పడెను. మన సంబంధమునే చెడి నోటు చున్నట్లు లెడు చేయుబడినాడు. వాని సహాయము చేయుట కొరకు ధనము తనంతట ఇతర నిధుల నాతడు తెలియగలిగిన సహాయ మంతయు జేసినాడు. ఈ నగరములోని కొన్నింటిలో గొప్ప మైనదిగుజా ప్పిశా దొరవారి యొక్క తోట దానిని గొని నాడు. ఈ విధముగానైన తాను సహాయము జేయ యునని అతడు వలచినాడు. అట్లు చేసినాడు. మోహము తన స్వాటు విలువుతోని, తాను గ్రామాంతరము పోయిన ప్పుడు దానిని అయిన నాన్నను ఇచట గాలాడకొని తెచ్చి వేసి యున్నాడు.

"మన దేశముకొరకు మా వారు అట్టియున్న వి మన కెట్లు గూడ లభించిన విజలి తన సేటుంగమును జూపుభక్తి జేయియుండెను అనంగతే చెప్పుడు నీ వెట యట్లు ప్రవర్తించెను."

సుభద్ర విజలివిద్ధ గుండగుండి, రెండు చెం ద్రుకల బంతుల కళకళగ విజలి! విజలి! ఇకపాటి నన్ను ద్వేషింపు మంటికని పలికియుండిన అని అమతో చెను.

ఓటిక ప్రతిభాగమైన, స్వర్గ సూదకమైన తన వాలుకను ఆమె కన్నుపై నిడెను.

ఈ పేరము. ఇంకను.

అంకం ఆకు సుచితము గా బంధ బడును.

ఈ గ్రంథము పరము శరీర వ్యాయామ విషయము లు పూర్తిగా చర్చింపబడినది ఇవి గా వారి యొక్కయు, నా శిష్యుల యొక్కయు పెర్కు సద్గుణము చూచి యుద్భాలయా పటుసూలు సొవ

నా అనుభవ శాస్త్రీయ శరీర వ్యాయామ పద్ధతి.

గలవు. దీనిని సమగ్రముగా పఠించితిరేని వ్యాయామము పద్ధతి మీకు బాగుగా బోధపడగలదు. ప్రతిభారతీయునకును దీని జదివిన మాత్రమున నూతనోత్సాహము కలిగి శరీర వ్యాయామమునకు కలిగి తీరును. తపాలా ఖర్చుకు మాత్రము రు 0-2-0 బిళ్ళలు పంపితిరేని యీ గ్రంథమును వెంటనే పంపబడును. దీన నిర్మితిన సూత్రములు విస్పంతయముగ మార్చగలిగి తీరును. ఈ సమయము పోగొట్టకోవలదు. ఈ విషయమును చిత్త మునందుంచుకొనే లేఖను వ్రాయుడు. ఆయురారోగ్య బలము సంభవింతురు గాక.

ప్రొఫెసర్ యం. వి. కృష్ణారావు, జిమ్నాస్టిక్ శరీర వ్యాయామ మార్గదర్శి, పోష్టు బసవనగుడి, బెంగుళూరు సిటీ.

ఆండాళు చరిత్రము

(వేలూరుశ్రీరంగధామ నాయకుగారు)

చెన్న పురికి పశ్చిమమున నెలకొనియుండు శ్రీవిల్లిపుత్తూరు అను దివ్యక్షేత్ర స్థానములగు పెరియాళ్వారులు మనోహరమైన నొక వనమునిర్మించి వనములో తులసీతో జాజిసంపెంగ మల్లె మొల్లలాదిగాగల నానావిధ పుష్పజాతులు నిరంతరం వసంత కాలమో యనఁ పుష్పభరితమై యుండునట్లు చేసి కాపాడుచు ప్రత్యహము నానంద వనములో ప్రవేశించి కుసుమ ముల గొని యింటికి నాదివ్యక్షేత్రమున నెలకొనియున్న వటపత్రశాయికి గమ్మతైన మాలలగూర్చి సమర్పించి ఆనంద నిర్భరుడై కాలము గడుపుచుండెను. ఇట్లు నొనర్చుచుండు నాయోగీంద్రుడు నొకదినము నానంద వనములో పుష్పములు కోయుచుండగా నచ్చట భూదేవాంశముచే ఉద్భవించిన నొక శిశువు గోచరము కాగా ... ద్రవించిన పెన్న నేత్రములతో నా శిశువును చూచెను. ఇట్లు జాలిజాలి నా ముద్దులొల్కుచున్న ఆశరీర శిశువు అపరిమితానందముతో నిదియు శ్రీరంగనాథుని కృపచే లభించినదని స్వామిని ఒక పరిగా గొనియాడి యుల్లాసమానసుండై శిశువును యెత్తుకొని యింటికిపోయి ఆనంద బాష్పములొలుక తన సతికి నిడెను. ఆ శిశువు పుట్టిన నామకరణ మహోత్సవమును గావించి గోదాదేవి యని నామమిడెను. అతి గారవముగా పెంచుచుండెను. అట్టియాచిన్నారి నాటాడ వచ్చుమందు పిమ్మట ముఖ కాంతి చంద్ర ప్రకాశోత్సవమువలె వర్ధిల్లుచుండెను. ఒక క్షత్రియ వనితా యువతి జానకీదేవిరూపా యను యపురూపయౌవనము సంపూర్ణముగా సువ్విదైన విధ్యయును తండ్రిగారికి సహాయముగా పుష్పమాలలు బహు వినోద తరములుగా కూర్చు చు నాటికూర్చిన మాలలు తాను సిగయందు ధరించుకొని నద్దములో తన రూపు లావణ్యమును జూచుకొని ఆ తరువాత వాటిలను తనతండ్రి చేతికిచ్చి భగవంతునికి సమర్పింప బంపుచుండెను. ఇట్లు ఒకప్పుడు యా గోదాదేవి పర్యాయముగా పర్యాయమునకు ముడుచుచు శ్రీరంగనాథుని పరమభక్తి సంపన్నురాలై నాతోడను అపూర్వుని తలంచుచుండెను. అనేకమున్నారాయణ మూర్తి పిమ్మట పలుపురికి కి అనురాగించి నా మనోరథము నెరవేర్పం బూని పెరియాళ్వారుకు స్వప్నమందు సాక్షాత్కరించి గోదాదేవిని ప్రవర్తిల్లుచున్న అండాళుని నాకిచ్చి వివాహము గావింపుమని సెలవిచ్చి అంతర్ధాన మాయెను. అంత నాభాగవతో త్తమునిచేత మేల్కాంచి పరవశుడై కడుమోదమొంది ఉదయము యగుట చెలిని కేంగా పరుగుట శ్రీరంగనాథుని భక్తులు నొకట మూర్ఛ తొల్లిదముల నమందుగ బంగారు శారధములను కర మున ధరించి విష్ణుపదమును ఉండుటను గని తత్తప్పు పలితార్ధమై నిటుల ప్రకాశించుచున్న దనియు శ్రీరంగనాథుడు పిలుచు లిఖించి యుండినని యు నికవించి నాలుగు భక్తులకు సౌమ్యల్లినటువంటి ధని ప్రార్థించుచు ముప్పది నిజముగా నాకేతెం చిన కొర్కెను ప్రశంసించి నారికె కడప శ్రీరంగ నాథుని నిర్మల మతితో ధ్యానించి నారిని ఈ ... ఆగమయున కట్టకష్మని నొకయొకపుండు ఈ ఛద్ర ... గందరంభమ అనిచెన ...

నారి సాక్షాత్కరింప పెరియాళ్వారు ప్రేమతో ... గో దాదేవిని యనివార్యమును చే తేట కిల ఆండాళుదేవిని అలంకరించి శ్రీరంగనాథుని సన్నిధిని జేర్చి సకల దేవ బృందమును, ఆనందాతిశయమునకు మునుగుచుండ పరిణయము గావించి అత్యానందమును జెంది సదా శ్రీరంగనాథుని అనన్య భక్తితో గొలుచుచు పుష్ప కైంకర్యము విడనాడక జీవిత కాల పరియంతము జేయుచు తిరుప్పావై నాచ్చియార్ తిరుమొళియను వైష్ణవ ప్రబంధములను రచించి అంత్య కాలమునకు సాయుజ్య పదవిని బొందెను.

సుఖసంకట వ్యాధులు

హిందూ దేశమునందు ప్రతిమనుజునకు సుఖవ్యాధులకు లోనై యున్నట్లు లెక్కలవలన తెలియు చున్నది. క్రింది విశ్వాసపాత్రమగు "గొనొర్జోల్" అని ప్రకటన బడినది.

శిరోరోగములు, మేహరోగములు, సకల విధమైన మూత్రరోగవ్యాధులు "గానొర్జోల్" కుపయోగించిన ప్రపంచములోని వైద్యులాదరణచే నిరుపయోగ బడినవి. పెలయన ఇదరే మేలయిన ఔషధము. అన్ని కొట్లు గొనుటకు ఈ క్రింది ఏజంట్లువద్ద లభించును.

జె. పాల్టు అండు కో., మద్రాస్ ఫార్మసీటికు కెమిస్టు సికింద్రాబాదు
శేష్టిరి అండు కో. కెమిస్టు డ్రగిస్టు, హైదరాబాదు.

ప్రామఫోను
ధర రు ౧౧—౧౪—౦

బొమ్మలో మాదిరి చిన్న సైజు గ్రామఫోను, సులువుగా తీసికొని పోవచ్చును. బహు అందమైనవి క్రొత్తకరము. సామాన్యముగా అన్ని రాగములను పాడుచు సూతనముగా కనిపెట్టబడినది. ధర్మక మిక్కిలి ఉపయోగకారి ... పని చేయగలదు. పెద్ద గ్రామఫోను మాదిరియున్నను పనిచేయును. బలము గల మెకానిజము గలది. రెస్టు లేటుకు. సౌండుబాక్సు మెటల్ హారను గలిగియుండును. పెద్ద సమావేశమున కుయినను చక్కగా పాడి వినిపింప గలదు. అందముగా రంగు వేయబడినది.

ఒక గ్రామఫోను రెండు రెకార్డులకు ధర, ఒక సొట్టుకు సూదులు ధర రు ౧౧—౧౪—౦ ప్యాకింగు పోస్టు ఖర్చులు మున్నగునవి అంతయు పైపు అగులు తాకారుడు ఒకొక్కటికి రు ౬—౦—౦

ఫ్యాన్సీ హౌస్ ఫ్యాక్టరీ
టి. ఎస్. విద్దింగున్, కా... మద్రాసు.

స్థానిక వృత్తాంతములు

కాలమాననివేదిక

ఈ నెల ౫ తేదితో అంతమగు వారమున రాష్ట్రమంతటను వర్షము కురిసినది. కరీంనగరము జిల్లాయందు ౩.౧౮ ఇంచులును, వరంగల్లు జిల్లాయందు ౫.౨౫ ను, నల్లగొండ యందు ౪.౩ ను, ఆదిలాబాదయందు ౪.౧౧ ను కురిసినది. పునాస చేలువిత్తుట ముగిసినది. పునాసచేలు రాయచూరు, గుల్బర్గా, మిర్యాలగూడెం నల్లగొండ, మధిర, చేసిన్న తాలూకాలయందు తప్ప మిగత చోట్ల బాగుగానున్నవి ఈపై తాలూకాలయందు అతివర్షముచే చెడిపోవు మాదములుగలవు వరిపైరునాటు జరుగుచున్నది.

జిలోలి, గంగావతి, లింగసూరు, అహమదపూరు, ఉద్గీర్, తాలూకాలయందు పిటికి యిబ్బందికలదు. జన్నారాడ, బాగాత్, దేవరకొండ తాలూకాలయందు పశువులచేత కిబ్బందిగలదు పశువ్యాధినాంజేయం, రాయిచూరు, మహబూబునగరు, నిజామాబాదు, వరంగల్లు అదిలాబాదు, కరీంనగరము జిల్లాలయందచటచట గలవు

గోధుమలు, దొడ్డుబియ్యము, జొన్నలు, రూపాయికి ౪,౪,౧౧ సేర్లచొప్పున జిల్లాలయందు విక్రయింప బడుచున్నవి హైద్రాబాదు నగరమునందు దొడ్డుబియ్యము, జొన్నలు రూపాయికి ౫, ౧౧ సేర్లు అమ్ముచున్నారు.

రాయిచూరు జిల్లా క్షామనివారణ పనుల యందు పనిచేయుచున్న కూలి వాండ్రసంఖ్య నిత్యము సగటున ౧౩౯౧

తామీరాతు శాఖ

దిగువ అధికారులు మార్పు చేయబడిరి.___

[౧] మదద్గారు చీఫ్ ఇంజనీరులగు మౌల్వీ సయ్యదు అలీపోద్దీను సాహెబు కెనాలుడివిజను నిజాంసాగరుకు

[౨] ఎగ్జిక్యూటివు ఇంజనీరు మౌల్వీ సయ్యదు మిర్జా సాహెబు కెనాలుడివిజను నిజాంసాగరు నుండి ఔరంగాబాదు డివిజనుకు.

[౩] మౌల్వీ జమీలు అహమదు సాహెబు ఔరంగాబాద నుండి సబ్ డివిజను ఉస్మానాబాదుకు,

[౪] రాఘాకిషన్ గారు సబ్ డివిజన్ ఉస్మానాబాదునుండి మదద్గారు చీఫ్ ఇంజనీరు పదవికి

రెసిడెన్సీబజారుల కమిటీ

ఈ కమిటీ సమావేశము ౨౨ జూలై వాడు జరిగినది. ఇందు పాఠశాలలలో ఆరోగ్యనియమముల గూర్చి బోధించవలయుననియు, పాఠశాలల తరపున ఆ ప్రాంతపు శిశువు మాతల మహాసభ విధానముననుసరించి చేయించవలయుననియు ఈ తరపున కూర్పు రెసిడెన్సీబజారుల నిధిపై భారము పడకుండ చూడవలయుననియు, రెసిడెన్సీబజారుల యందున్న రెండు ప్రాథమిక పాఠశాలలకు [illegible] చేయించవలయుననియు తీర్మానింపబడెను.

వైద్యముగారు దర్శనమిచ్చుటలు

[illegible]

నల్లమందు చట్టము

ఈ చట్టము నందు కొంత మార్పు చేయబడినది. నల్లమందును ఇతర మత్తు పదార్థములను [illegible] అధికారులు తాలూకాలలో [illegible] ప్రకటింప బడినది.

ఆర్థిక శాఖ

ఆర్థికశాఖ కార్యదర్శి మదద్గారులగు రాజా రు వేంకటరావు గారికి ౧౦౪౦ నుండి రు ౧౨౫౦ వేతనము నిచ్చునట్లు ఆజ్ఞయివ్వబడినది.

ఉస్మానియా కళాశాల

మదద్గారు ప్రొఫెసరులగు సయ్యదు ఆలీ సాహెబు ఉద్యోగ కాల పరిమితియందొక సంవత్సరము పొడిగింపబడినది.

రసాయన శాస్త్ర ప్రొఫెసరులగు డాక్టరు ముజఫరుద్దీన్ సాహెబు ధృవపరుచబడిరి వీరిని మొదలు అయిదు సంవత్సరముల కొరకే నియమించియుండిరి

నగరన్యాయ స్థానము

బుధవారము సాక్షి కోర్టునందు మొహర్రం దినములలో ప్రభుత్వముగారి ఫర్మానుకు వ్యతిరేకముగ చక్ వడి, కోటలో కూడుకొనిన నాంపల్లి హైస్కూలు ఉపాధ్యాయుడగు గులాం రసూలు అను నాతడు ప్రధాన దాడివిరాయి వద్దన తీసుకొని రాణ చేసు చాలాను చేయుటకు ప్రభుత్వ పక్షవారి ఆజ్ఞపొందుట నకు అభియోగమాపి చేయవలయునని సర్కారు పెరవికారు దరఖాస్తు పెట్టుకొనెను. కాని దండవిధాయి అభియోగ విచారణ అక్కుట సాక్ష్యము లాసన విరుద్ధమని భావించి నాదిలును విడుదల జేసెను. కాని పోలీసువారు ఆజ్ఞపొంది చాలాను చేసినచో నేరము విచారణ జరుగునని సూచింపబడినది

న్యూసెన్సు కేసు

పెద్దపల్లి షౌకారి శవము రెసిడెన్సి బజారు పోలీసు అధికారుల సెలవు లేనిదే బయటికి తీసికొనిపోయినందున ఏ యింటినుండి శవము వెళ్లెనో ఆయింటి యజమానుని పైన సిటీ క్రాంబాదు కోర్టులో చాలాను చేయబడినదని తెలియుచున్నది.

మార్వాడి హత్య కేసు

ఘాన్సారి బజారు మొదటి జాజముగారి యొద్దుట ఈ కేసు ౨౧ మహారేసరు నాడు విచారింప బడవలని యుండెను. కాని కొన్ని కారణముల వలన ఇది మారి ౨౬ మహారేసరు నాడు విచారణ అరంభము కాగలదు.

బాలికాపహరణము

ఘాన్సారి బజారు మొదటి జాజము యొద్దట నున్న ఈ యభియోగమున ఫక్తు జూలం ఏర్పరచుటయా లేదా యను విషయమున ౨౧ మహారేసరు తారీఖు ఏర్పరుప బడియుండెను కాని ఇదియు మారినది. ౨౬ మహారేసరు నాడు తేషీ నిర్ణయింప బడినది.

డాక్టరు ఎస్. వి. శ్రీరామ చార్యులుగారు

వీరు మద్రాసు ఆయుర్వేద ఫార్మసీ ప్రధాన వైద్యులు మేనేజరును డైరెక్టరులు వీరు చిన్న మద్రాసునుండి యిచటికి వచ్చియున్నారు [illegible]

వకీల్ల మహాసభ

ఈ మహాసభ విషయమున జరిగిన యేర్పాటులు పత్రికల ద్వారా తెలిసినియు, అహ్వాన సంఘము సరిగా ఏర్పడ లేదనియు, ఎందరో కొందరు తమ యిష్టానుసారము ఎన్నికలు జరిపిరనియు, కొందరు హిందూ మహమ్మదీయ న్యాయవాదుల దస్కతులతో నొక విజ్ఞప్తి [illegible] కార్యదర్శి కంపబడినది

గౌ. రాజేశ్వర రావుగారు

పీరియండిర్వా సంస్థానము విషయమున కొన్ని ప్రశ్నలకు నాటి వానికి సమాధానమును నిచ్చు ప్రార్థించుడు. రెసిడెన్సీ బజారులోని పలువురు గౌరవ మిత్రులు శ్రీయుత గోటిపాటి శ్రీరామారావు హైకోర్టు వకీలు గారు కూడ తానితీర్పు. శ్రీయుత గాజా బాయమ్మ (రాజేశ్వర రావుగారి భార్య) గారికిని ౨౦ మహారేసరు నాడు రిజిష్టరీ ద్వారా పంపిరని తెలియుచున్నది.

ఉపహారపు విందు

ఆంధ్రబాలంటీరు కార్ప్స (ఆంధ్ర స్వచ్ఛంద సేవాదళము) నాయకులలో నొకరగు శ్రీయుత పి. యల్లారెడ్డి బి ఏ. (సుజాత పత్రికా సంపాదకులు) గారు ఎల్ ఎల్ బి పరీక్షలో నుత్తీర్ణులైనందులకు సంతోషసూచకముగ బండీబజారులోని హిందీ కన్యా పాఠశాల భవనమున ఆదివారము ౨౪ మహారేసరు ౧౩౩౯ (౨౧-౭-౩౦) తారీఖున సాయంత్రము ౫ గంటల వేళ శ్రీ వేంకటరామారెడ్డి కొత్వాలు గారి అధ్యక్షత క్రింద నొక ఉపహారపు విందు నేర్పరచియున్నారు

సుజాతకు విరాళములు

బొంబాయిలోని కామాటి పురమున నివసించు చున్న మన ఆంధ్ర సోదరులున్న ,,తెలుగుసమాచార్'' సంపాదకులగు శ్రీయుత శంకర శాస్త్రి పర్నాగారు సుజాత సహాయార్థము ౫౦ రూపాయల బాగ్దానమును కేంద్రసంఘకార్యదర్శి ద్వారా ప్రకటించియున్నారు

సుజాతకు ఇటీవల కేంద్రసంఘము ద్వారా లభించిన విరాళముల పైకము ___

శ్రీయుత కృష్ణాజి నాయకు గారు (మొదటి రు ౪౦ లు గాక) } రు ౨౫

శ్రీ రాజా నాయని వేంకట రంగా రావు మునగాల జమీందారు గారు (మొదటి రు ౧౦౦ గాక) } ౨౫

నల్లగొండ జిల్లా సభలు

హైకోర్టు తీర్పు

ఈ తీర్పు దక్కను లారిపోర్టు యొక్క అమర్దాదు సంచికలోని ఫౌజ్దారి భాగములో ప్రకటింపబడినది. గ్రంథాలయములలో ప్రతి దానియందును ఈ తీర్పు ఉండుట అవసరము కనుక దీనిని ఉర్దూలో విడిగ ఒక పుస్తక రూపమున సిద్ధము చేయించినైనది. దీని వెల నాలి (౧) అణా యగును. తెనుగునందీ తీర్పు అనువదింప బడి, నల్లగొండ జిల్లా సభలు జరిగిన తరువాతి కొన్ని ముఖ్య సమాచారములతో గూడి, ,,నల్లగొండ జిల్లా సభలు'' అనుపేర ప్రకటింప బడుచున్నది. దీని వెల (౧) అణా మాత్రమే.

ఈ రెండు పుస్తకములు నిజాం రాష్ట్రములోని ప్రతి గ్రంథాలయమునందును ఉండదగినవి. కావలసిన వారు ఈ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించు కొనవచ్చును.

,,ఆంధ్ర పత్రిక'' రెసిడెన్సీ బజారు } మాడపాటి హనుమంతరావు కేంద్ర సంఘకార్యదర్శి.

గోలకొండ పత్రిక
ప్రభవ నామ సంవత్సర శ్రావణ శు॥ ౨
శనివారము

రిజర్వు బ్యాంకుబిల్లు

భారత ప్రభుత్వము స్టేటుబ్యాంకు స్థాపింపదలచి యీబిల్లు ప్రవేశ పెట్టినది. ఇది విచారణ గూర్చి సెలెక్టు కమిటీ కొప్పగింపబడెను. దీనికి సి శెనాగారధ్యక్షులు. బిల్లు యందలి ప్రతిష్ఠాజనక గూర్చియు తీవ్రముగు చర్చ జరిగినది. ప్రజాప్రతినిధులు డైరెక్టరుల పదవి యందధిక సంఖ్యాకులగు భారతీయుల నియమించుట గూర్చియు, షిల్లింగు ఆరు పెన్సుల రేటుపైన బంగారు నాణెములు చెలామణి యుండుంచుట గూర్చియు, వాదించిరి. తుదకు వీరిపంతమూ నెగ్గెను. ఇందు వలన చేయిలు బ్లాకెటుగారి కాగ్రహము కలిగినదట. రిజర్వుబ్యాంకు ప్రత్యేక బ్యాంకుగాదు. ఇం పీరియలు బ్యాంకుకు కమీషను నిచ్చియు, తన సొమ్మును ఆ దేశబ్యాంకులలో నుంచియు, ఈ విధముగా ఇరువదియైదు సంవత్సరములు వ్యవహారము నడుపవలెనట. ప్రభుత్వము వారు డైరెక్టరు పదవియందు ముగ్గురు భారతీయుల నియమించుట కేర్పాటు గావించుచున్నారు. ఈరీతి ప్రతివిషయము నందు బ్లాకెటుగారు అధికార బలమునను, తెగ రింపుల వలనను, తమ పంతము నెగ్గించుకొను చున్నారు. మహమ్మదీయ సభ్యులిదివరలో తోడ్పడినట్లు ఇప్పుడు కూడ వారి వెనుక తాళము వేయుచున్నారు. బ్లాకెటుగారు రిజర్వు బ్యాంకును వాటాదారుల బ్యాంకు చేయుదురట. భారతీయుల కిసుమంతయు యయినను లాభము లేని బ్యాంకునుండిన నేమి. పోయిన నేమి? బ్లాకెటుగారు బర్కాను హెడు ప్రభుత్వ ఆజ్ఞ ప్రకారము తెల్లవారి లాభము కొఱకు ప్రయత్నించు చుందురు. అందుకొఱకే డైరెక్టరుల పదవియందు తమ పక్షమువారిని నియమింపజూచిరి. ఇదివరలో రూపాయి మారకమును, ఉప్పు రకమును బిల్లులో [illegible] స్వప్రయోజనము కొఱకా సాధింప బడి నవి. ఈ బిల్లునకు కూడ ఆ దేయాపము నొ [illegible] ప్రయత్నించుచున్నారు. [illegible] భారతీయులకు [illegible] జరుగునో చూడవలసి యున్నది.

స్త్రీలప్రత్యేక కళాశాలలు

బొంబాయి నగరమునందు యువతీయువకులు సమావేశమయి స్త్రీలకు ప్రత్యేక కళాశాల లుంచుట అవసరానవసరము గూర్చి చర్చించిరి. ఒక యువతీలలామ స్త్రీలకు ప్రత్యేక కళాశాల లున్నచో మజాలేదని వాక్రుచ్చెనట. ఈ విషయమై ఆశ్చర్యపడ వలసిన యగత్యము లేదు. పాశ్చాత్య విద్యావ్యాపకము వలనను, వారి సభ్యతా స్వీకరణము వలనను, మన యువతీ యువకులు పాశ్చాత్య వేషములు ధరించి వారివలె నటించుట కుత్సహించు చున్నారు. కాని దీనివలన పులిని జూచి నక్క వాతబెట్టుకొని నట్లగు చున్నది. వేషభాషలు దప్ప తక్కిన సద్గుణములు వారి నుండి నేర్చుకొనుటకు ప్రయత్నింపరు. భారతదేశము వంటిచోట యువతీ యువకులకొకే కళాశాల లుండుటచే నెన్ని అనర్థములు కలుగుచున్నవో సర్వజన విదితమే. ప్రాథమిక పాఠశాలలున్న లోపము లేదు. కాని కళాశాలలకు యౌవనులు వచ్చెదరు. కాన యెట్టి వారికయినను అవయవమున ఇతర చింతలు పొడమకపోవు చుండును. యౌవన భ్రాంతియందు దిగులొందని యువతులును, యువకులును, చెడిపోవుదురు. కాన ప్రత్యేక కళాశాల లుంచుట యావశ్యకము.

వరంగల్లు కళాశాల

ఓరుగల్లు మున్నొకప్పుడాంధ్ర దేశమునకు రాజధానిగ నుండెనని సర్వజనులకు తెలిసేయున్నది. కాల ప్రవాహమున నెన్నియో మార్పులు జరుగు చున్నవి. భారత దేశమంతటను కీర్తి బడసిన కాకతి సామ్రాజ్య మంతరించెను. నాటనుండి నేటి పట్టణము అంధకార బంధురమై యుండెను. దయామయులగు మన ప్రభుత్వమువారు వరంగల్లునా ప్రాంతమునకు ప్రధాన స్థలముగ నేర్పరచి పూర్వ గౌరవమును నిలిపిరి. గత మూడు సంవత్సరముల క్రితము తెలంగాణమునకు ముఖ్య పట్టణమయ్యెను. ప్రాంతాధికారి నియమింప బడెను. కాని కళాశాల లేని లోపముండెను. ఆంధ్రులు హైద్రాబాదుకు వచ్చియే ఉన్నత విద్య పొందవలసియుండిరి. గత రెండు సంవత్సరముల క్రింద మహా [illegible] ప్రాంతమునందు రెండు కళాశాలలు స్థాపింప బడెను. ఆంధ్రులు కన్నులు తెరచిరి. ఓరుగల్లు సంస్కృత కళాశాల [illegible] ప్రయత్నించిరి [illegible]

కాల సౌకర్యము కొంతవఱ కబ్బినందుకు పౌరుల కృషియును, ప్రభుత్వమువారి ఆదరణయును, ప్రశంసనీయము. ఈ కళాశాల ఆంధ్రులు పాశ్చాత్యత్వము బడయుటకు మార్గదర్శక మగుగాక. అయినను నొక సంగతి వినుచున్నాము. ఇందు ఆంధ్రము సంస్కృతమునకు తావొసంగ బడలేదట. ఆంధ్ర భూమకు ముఖ్యస్థానమగు ఓరుగల్లు నందే ఆంధ్రమునకు ప్రాముఖ్యము లేనిచో ఇంతకన్న వేరు దౌర్భాగ్య ముండనేరదు. ఇది నిజమే యయినచో ఇట్టిలోపము ప్రభుత్వము వారు వెంటనే తీర్చెదరని నమ్ముచున్నాము.



నవ పరిష్కృతి వార్షికోత్సవము. రాజమండ్రి

ఆగష్టు ౬, ౭ శని, ఆదివారము

ఆర్యా!

మా॥రా॥రా॥శ్రీ ఆంధ్రభాషా వ్యాపకులు సుబ్బారావు పంతులు బి. ఏ. బి. ఎల్. గారి యాధిపత్యమున పైసభలు రాజమండ్రిలో జరుగును గాన తామ సమితముగా దయచేసి సభలు జయప్రదముగా జరుప ప్రార్థితులు. సభలు టౌనుహాలు వారి నాటకశాలలోను జరుగును. వాసమువారి సత్రములోను ఏర్పాటు చేయబడును.

కార్యక్రమము

౬వ తేది ఉదయము ౯–౩౦ గంటలకు గొదావరకు విహారము, ఇష్టగోష్టి, రోగులకు పళ్ళు. ౧–౩౦ గంటలకు వాసంవారి సత్రములో ఫలహారము విందు. ౨–౩౦ నాటకశాలలో ఆహ్వాన ప్రార్థన, అధ్యక్ష పదవి స్వీకరణము, ఉపన్యాసము, అధ్యక్ష నియామకము, అధ్యక్షోపన్యాసము. ౭ గంటలకు వాసంవారి సత్రములో భోజనములు. ౭వ తేది ఉదయం ౯ గంటలు నాటకశాలలో ఆంధ్రశాస్త్రి ప్రకృతివైద్య గోష్ఠి లోచనసభ, ప్రకృతి వార్షికోత్సవము, బహిరంగోపన్యాసములు. ౧–౩౦ గంటలకు వాసంవారి సత్రములో భోజనములు విందు. ౩ గంటలకు వైశ్య సేవాసదనములో స్త్రీలకు ప్రత్యేకసభ. ౭–౩౦ గంటలు నాటకశాలలో తీర్మానములు, ఉపన్యాసములు, అధ్యక్షుని వివర్య గోపన్యాసము.

N.B. ఇతర [illegible] తెలియపరచ ప్రార్థన.

[illegible]

వివిధ విషయములు

బీముబైరు లైను

ఇదియొక దూర శ్రవణతంతి మార్గము. బొంబాయినందొక కం పెనివారీ సేవను స్థాపించిరి. దీని ప్రారంభోత్సవము రాజ ప్రతినిధిగారు జరిపిరి. విదేశములయందు దూర శ్రవణము, వైరులెసు, మొదలగు అనేక మార్గములు గలవు. భారత దేశమునందిది యిప్పుడిప్పుడే ఏర్పాటు గావింపబడుచున్నవి. ఇండియా ప్రభుత్వము వారుకూడ ప్రోత్సాహ మొసగ దలచియున్నారు. ఈ దూర శ్రవణములవలన యెన్నివేల మైళ్ల దూరమునుండియైనను వినబడగలదు. ఇంతకన్న తొందరగ పనిజరుగును.

సత్యాగ్రహ మే స్వరాజ్యమునకు మార్గము

శ్రీ రూపా గారు గాంధీ మహాత్ముని ,,సత్యాగ్రహ పరిమితి'' అను వ్యాసము జదివినపిమ్మట, మహాత్ముడు శ్రీకృష్ణునికన్న పైకి పోవుచున్నారనియు, గాంధీగారు యోగము గూర్చిగాక హిందూ దేశము గూర్చియే ఎక్కువ చింతించిన వారు భారత దేశమును దాస్యవిముక్తి గావింప గలుగుదురనియు ప్రకటించిరి.

హిందూ మహమ్మదీయ సంబంధము

హిందూ మహాసభ కార్య నిర్వాహక సమావేశము కాశీయందు ఈ నెల గడచిన తేది హిందూ మహమ్మదీయ సంబంధముగూర్చి విచారించుటకు జరుగును. పండిత మదన మోహన మాలవ్యాగారు మతోద్ధారకు లకు అగౌరవకరమగు ప్రాతిల ప్రాయకుండునట్లు పోత్తు నియమించుటకై యుపపాదించెదరని తెలియుచున్నది.

బ్రిటిషు సైన్యములు చీనాపీనుట

సికిందరు సెంట్రలు కేమ్‌, సికిందరు మ్యాచురమౌంటెటు ఇరిగా భాటరీ సాంఘూయి విడి హిందూ దేశమునకు వచ్చుచున్నవి.

జెనరలు డయ్యరుగారు చనిపోయిరి

జలియను వాలాబాగు హత్యలకు కారకులగు జెనరలు డయరుగారు చనిపోయిరని రూటరువార్తలవలన తెలియవచ్చినది. భారత దేశమునకు వీరు చేసిన మేలుగూర్చి తెలిసికొనుట యవసరము. వీరు ౧౯౧౯ మున కొలటు చట్టము నిరసించుచు సభ జరుపుచుండ తీరంగులు సైన్యము వెంటనిడుకొని అసహాయులు నగు భారతీయులు కాల్చిరి. కొందరిని సందులో ప్రాకించిరి. చేయవలసిన అవమానములన్నియు చేసిరి. ఇందువలన ౪౦౦ మంది చనిపోయిరి. ప్రభుత్వమువారు వీరిని తొలగించిరి. ఇంగ్లండునందు ౧౯౨౦ నుండి విశ్రాంతగా నుండిరి. పై హత్యజరిపిన్నమ్మటనె అసహాయోద్యమము బయలుదేరినది.

అపూర్వ నాణెములు

[illegible]పురమున ఒకవిులు యజమానునికి రెండు బంగారు పూర్వ నాణెములు దొరికినవి ఒకటి రూపాయియంత యున్నది ఒకటి [illegible] ఒక ప్రక్కను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున్నవి.

ప్రవక్త వలె క్షోభింపుడు

రంగీలా రసూలు ఇత్యాది పుస్తకముల వ్యాసముల నిరసించుటకై ఈ దినము మహమ్మదీయులు మత ప్రవక్తవలె నమ్మకముతో మెలగుచు, మహమ్మదు యొక్కటిగాను మహమ్మదీయులలో నుండవలెను.

ప్రొఫెసరు కోడి రామమూర్తి గారి సర్కసు

కలియుగ భీముడని పేరొందిన ప్రొ. కోడి రామమూర్తి గారు పెక్కు సంవత్సరములనుండి నిలిపి వేసిన సర్కసును మరల గత శుక్రవారము రోజున చెన్నపురిలో ప్రదర్శించిరి.

హిందూ మహమ్మదీయుల ఐకమత్యము కుదురదు

హిందూ మహమ్మదీయ సఖ్యతగురించి తాను మొదటినుండి పనిచేయుచున్నాననియు, పండిత మాలవ్య లజపతిరాయిగార్లు మహమ్మదీయులకు ప్రబలశత్రువులైనను నేను వారితో కలిసియే హిందూ మహమ్మదీయులకు సఖ్యత కుదుర్చవలయును నుద్దేశముతో పనిచేయుచుంటిననియు, కాని పరిస్థితులు మారుచున్నవనియు, హిందువులు మహమ్మదీయ ప్రవక్తను నిందించుచున్నారనియు, ఇట్టి పరిస్థితులలో హిందూ మహమ్మదీయులకు సఖ్యతగూర్చుట కల్లయనియు, మవులానా హజరతు మోహాని గారు నాగపూరులో నుపన్యసించిరి.

వసుంధర దేవిగారు

వీరు మద్రాసు విశ్వవిద్యాలయపు ఎం. ఏ. పరీక్షయందుత్తీర్ణులైరి. ప్రభుత్వమువారు సైన్యజాస్త్రముగూర్చి విద్యార్థి వేతనమిచ్చుట కంగీకరించిరి. వీరు ఇంగ్లండునందు జదివెదరు. ఇంగ్లండునకు పోవు ఆంధ్ర యువతులలో ఈమె మొదటి స్త్రీ.

నాగపూరు సత్యాగ్రహము

సత్యాగ్రహ సంఘమువారు రెండు దినములు చర్చించి మరల సత్యాగ్రహము నడుపుటకు తీర్మానించిరి. రూయికరుగారు నాయకులుగ నుందురు. సత్యాగ్రహము ఆగస్టు ౧వ తేదినుండి ప్రారంభమగును. కమిటివారు ఒక వేయి వాలంటీరులను, ఒక వేయి రూప్యములను సమకూర్చుటకు నిశ్చయించి కొనిరి.

పునర్వివాహ చట్టము

బొంబాయి నగరమునందలి చట్టము గూర్చి మార్వాడీ విద్యాలయమునందు సభ జరిగెను. సరోజినీదేవి, హార్నిమెన్ గార్లు తప్ప ఇతర బొంబాయి నాయకులు రాలేదు. ఎం. డి. అల్తేకరుగారిట్లు వ్యాఖ్యానించిరి:—

గత శతాబ్దమునందు వితంతువులను హీనముగ జూచియున్నారు. వితంతువులకు వివాహము చేసిన గృహకృత్యములు నెరవేర్చుట కెవరుండెదరని కొందరు తలంచిరి. పురుషు లెన్నియో వివాహములు జేసికొనుచుండ స్త్రీలకట్టి హక్కులు యియ్యబడలేదు. రాజకీయ హక్కులనుగూర్చి పోరాడు నాయకులు గలరు. కాని అదే నాయకులు స్త్రీలకు స్వాతంత్ర్య మిచ్చుటకు నిరాకరించుచున్నారు. స్త్రీలు బలవంతముగ వితంతువులైన వారి స్వాతంత్ర్యమునకు భంగము కలుగునని పురుషులు భావించుచున్నారు.

నిమ్నులు అనంతరం [illegible] గారు [illegible] సభయందు [illegible] చేయగనే లాభము లేదని [illegible] [illegible] స్త్రీలకు స్వాతంత్ర్యము [illegible] [illegible] [illegible] [illegible]

ఇండియా పార్లమెంటు

ఇంగ్లండునందు కొందరు లేబరుసభ్యులు కలసి భారతదేశ స్వరాజ్య విధానము తయారుచేసిరి. దాని ప్రతి కాంగ్రెసునకు పంపియున్నారు. భారతదేశ పరిపాలన మంతయు ఆసెంబ్లీయందే యున్నప్పటికి ఒకటి రెండు మంత్రుల ఆధీనమున నుండును. కేంద్ర శాసనసభకు రెండు చేంబర్లుండును. దీనికే ఇండియా పార్లమెంటు అని పేరు. రాష్ట్రీయుల పరిపాలనకు ఆయా శాసన సభలనుండి ప్రత్యేక మంత్రులు ఎన్నుకొన బడుదురు. ద్వంద్వ ప్రభుత్వ విధానము తొలగింప బడును. ఓటు అధికారము సర్వసామాన్యముగ నుండును. ఆల్ ఇండియా కౌన్సిలు (అఖిల భారత మంత్రుల సభ)కు ఇప్పుడున్న ఇండియామంత్రి అధికారముండును. ఉన్నత పదవులయందు భారతీయులే నియమింప బడుదురు. దేశీయ సంస్థానములు స్వరాజ్య పరిపాలనము క్రిందనే నుండును.

ఈబిల్లు కామన్సు సభయందు ప్రవేశ పెట్టబడును. లేబరు నాయకులందరు ఆమోదించుటకు వాగ్దత్తము జేసియున్నారు. ఈబిల్లు లేబరు పార్టీ పక్షమున బడి విస్తరింప జేయుటకు చేయబడినదని ఆంగ్ల రాష్ట్ర నాయకులగు మిత్రులుగారు అభిప్రాయ పడుచున్నారు.

స్టేచూటరీ కమిషను గూర్చి సర్ అలీ ఇమాం గారి అభిప్రాయము

ఈ కమిషనునందు పార్లమెంటు సభ్యులే నుండిన లాభము లేదనియు, భారతదేశ రాజకీయ నాయకులకు కూడ సమానాధి కారములతో కమిషను యందుండుటకు హక్కుగలిగి యుండవలెనని సర్ అలీ ఇమాంగారు నుడివిరి.

రోమేనియా నూతన రాజు

౬॥ సం॥ రోమేనియారాజు మనుమడు బాలుడు. అతడు రాజు అని అతని దాయి (Nurse) చెప్పెనట. అంత ఆబాలుడు తానురాజు కావున అడుకొనవచ్చునా లేదా అని ప్రశ్నించెనట.

బ్రిటనునందలి భారతీయ విద్యార్థులు

బర్లిను నగరమునందు హిందుస్థాన అసోసియేషను సభజరిగెను. అందు ఎడింబరో నందలి వర్తమాన స్థితి గూర్చి చర్చించి బ్రిటిషు సామ్రాజ్యము నందు భారతీయుల హక్కులనెవ్వ రాదరింపగ యుండుటలేదనియు, జర్మని, ఫ్రాన్సునందు విద్యాభ్యాసము జేయవచ్చుననియు, ఈ దేశము భారతీయుల మిత్రులుగను, సమానాధి కారులుగను చూచెదరనియు, కనుక ఇచటికి వచ్చువారికి సంఘము సహాయము జేయుటకు సిద్ధముగ నున్నదనియు తీర్మానించిరి.

అనంతపురము ఆంధ్రసభలు

చెన్నపురియందు కాంగ్రెసు సంఘమువారు మ. రా. శ్రీ. కాశీనాథుని నాగేశ్వరరావుగారి యధ్యక్షత క్రింద సమావేశమై ఇచ్చటి ఆంధ్ర రాష్ట్రీయ మహాసభ అధ్యక్ష పదవికి దండు నారాయణరాజు ఎం. ఎల్. సి. అయ్యదేవర కాళేశ్వరరావు ఎం. ఎల్. సి. కడ్డె రంగయ్య నాయుడుగార్లను ఆంధ్ర మహాసభాధ్యక్ష పదవికి శ్రీ ఎ. బి. లక్ష్మీనారాయణరావు పల్లా శేషగిరిరావు పంతులుగార్లను సిఫారసు చేసిరి. జిల్లా సభ్యులు కాంగ్రెసులో జేరుట కనుమతించుచు తీర్మానము గావించినందుకు ఘనకేశవరావుగారి నాక్షేపించిరి.

భారతవర్ష పత్రికా సంపాదకులు

సత్యాగ్రహము చక్కీ గారు హైకోర్టుతీర్పు ననుసరించి గత సోమవారము నాడు జైలుకుపోయిరి. వీరు ౧౫ దినములు కారాగార మందుండ వలయును. రూ|| ౫౦౦ జుర్మానా దాఖలు చేయబడినది. ఈశిక్షకు కారణము పాబ్నా అల్లరులగూర్చి వ్రాసిన వ్యాసము అయియున్నది. ఇప్పుడు భారతవర్ష పత్రికకు ఉపేంద్ర నారాయణ నియోగిగారు సంపాదకులుగ నున్నారు.

శివవిగ్రహము తీసివేయుట

కలకత్తా యందు పోలీసువారు దారాప్రాపైన నున్న శివవిగ్రహమును పెకలించి తీసివేసిరి. దీనికి కారణము వారి అనుమతి లేక స్థాపించుటయట. హిందువులు సభ జరిపి పునస్థాపించ వలసినదనియు తీర్మానించిరి.

జమ్నాదాసు ద్వారక దాసుగారు

పాండురంగ నగరి సభ్యుడును, భారత శాసన సభ్యుడును, కాటను మిల్సు లిమిటెడ్ కంపెనీ ఏజెంటుగను, నున్న జమ్నాదాసు ద్వారక దాసుగారు, బొంబాయి హైకోర్టులో దివాలా పెటిషన్ దాఖలు చేసిరి. వీరికి వర్తకమున నష్టముగలుగుటయేగాక అప్పులు ౧౩ లక్షలని తెలిసినదట

మతాంతర వివాహము

నాగపూరులో డాక్టరు మూంజేగారి యాధ్యక్ష్య క్రింద హిందూసభ జరుపబడినది. సామంతికను అను హిందూమతేతరమును దీయుని వివాహమాడుట హిందూ సంఘ నిర్మాణమునకు హానికరమైనదని తీర్మానము ప్రతిపాదింపబడెను. మతాంతర వివాహముల నావిష్కరించుచు కొందరు మాట్లాడిరిగాని పైతీర్మానమునే ద్రఢపరిచిరి. పై వివాహము నామోదించుచు వ్రాయబడిన వ్యాసముల వైఖరిని ఖండించుచు మరియొక తీర్మానము ఆమోదింపబడెను.

మగపిల్లలులేనిచో మజాలేదు

బొంబాయి నగరమునందు, స్త్రీలకు ప్రత్యేక కళాశాల లుండవలయునా అక్కరలేదా యను విషయమున చర్చించుటకు విద్యార్థినుల సభజరిగెను. బాలురు బాలికలు ఒకటే కళాశాలయందు చదువుట మంచిదని తెలుపుచు మగపిల్లలు లేనిచో మజాలేదు అని ఒక విద్యార్థిని చెప్పెను. పురుషులు స్త్రీలు ఒకటే కళాశాలయందు చదివిన స్త్రీలకు సంపూర్ణ స్వాతంత్ర్య ముండదని మరియొక విద్యార్థిని వాదించెను. ప్రత్యేక కళాశాల లుండకూడదను తీర్మానమే అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను.

రాయల్ కమీషన్

రాయల్ కమీషన్ గూర్చి యీ వారమున ప్రకటన గావింపబడును. కర్నలు వెడ్జివుడ్, హ్యాని ష్నాల్, బెంజిమన్ ఫార్బెసు మ్యాక్ గార్డలో దొంచ రో [illegible] సభ్యులుగా నియమింపబడుదురు.

అహమదాబాదు

ఇచట రెండు రోజులలో ౧౧ అంగుళముల వర్షము కురిసినది. వాగులు, మిల్లులు మూయబడినవి. మైదానములు తటాకములుగ మారినవి. ఇంకను వర్షించుచున్నది. ఇప్పుడుండిన వార్తలవలన కటా గంటలలో [illegible] ఇందులో వర్షము కురిసినట్లును, సబర్మతీనది నాశనము ప్రవహించుచున్నట్లును, సుమారు రెండు వేల గృహములు కూలిపోయినట్లును తెలియుచున్నది.

కాంగ్రెసు వర్కింగు కమిటి

కలకత్తా నగరమున అగష్టు నెల ౧౬, ౧౭, ౧౮ తేదులయందు జరుగును.

జమీందారు పత్రిక సంపాదకుడు

సయ్యదు లాల్ షా సా|| ౧౫౩ సెక్షను ప్రకారము అరెస్టు చేయబడిరి

జాతీయ సభాధ్యక్షత

కలకత్తా, బొంబాయి, సింధు రాష్ట్రీయ మహాసభలు రాబోవు మద్రాసు కాంగ్రెసు అధ్యక్ష పదవికి డాక్టరు అన్సారి సా|| పేరు సూచించిరి.

మహాత్ముని సంచారము

గాంధీగారు మైసూరు రాష్ట్రమున ఇంతవరకు ౧౩ జిల్లాలయందు సంచరించిరి అన్నిచోట్లయందును ఖద్దరు, అస్పృశ్యతా నివారణము, గూర్చి ప్రబోధించిరి. ఏడు వేల రూపాయిలు ఖద్దరునిధికి వసూలైనవి

శ్రీయుత అక్కినేపల్లి జానకి రామరావుగారు

ఆంధ్ర భాషాభిమానులగు వీరు నరసింగ్లు వందలి కాకతీయ గ్రంథమాల సహాయార్థము నూరు రూపాయల విరాళము దయచేసిరి వీరి యుదార భావము ప్రశంసనీయము ఇట్టి విద్యాధిక ధనాధిక మహాపురుషులు ఈ కాలమున నిజాం రాష్ట్రాంధ్ర దేశమున ఎందరో కావలసి యున్నారు కొంత కాలము క్రింద వీరు [illegible] నూరు రూపాయల విరాళము వార్షికమొకటి సంవత్సరము దయచేసిరి. వీరు విఖ్యాతులగు దేశోద్ధారకులు మరియు శ్రీ తిమ్మక మళ్ల సీతారామ చంద్రరావుగారి మేనల్లుడుగారు. వీరి మేనమామగారును మంచి విద్యాప్రియులు. వారును మన రాష్ట్రమున నిప్పుడిప్పుడు ఆరంభ మగుచున్న విద్యావిషయక కార్యములను దారబుద్ధితో ప్రోత్సహించు చున్నారు. వీరిద్దరును నల్లగొండ జిల్లా వాస్తవ్యులు. ఇట్టివారికి దేశీయులు కృతజ్ఞులై యుందురు.

కొలిపాక

(ప్రత్యేక విలేఖరి)

దొంగతనము

సుమారు పదిహేను రోజులనుండి యిచట విచిత్రదొంగతనములు జరుగుచున్నవి. ఒకమస్తెదారు కంపౌండు దిడ్డిని యొవరో తీసుక పోయినారు సుమారు ౧ గంటవగలు ఒకయింటినుండి ౧౦ తులముల నగలు దొంగిలింపబడినవి. ఇంటివారు ద్వారమువద్దనే కూర్చొనియుండిరి. వెనుకనుంచావచ్చి దొంగిలింపబడినది. ఒక దేశపాండ్యా ఇంటిలో రాత్రిపూట రాళ్లురువ్వబడినవి. ఇట్టి విపరీతములు జరుగుచున్నను పోలీసువారే పర్యవేక్షించకపోవుట ఆశ్చర్యకరము. ఇకనైన స్థానిక పోలీసు ఇన్స్పెక్టరుగారు తగుయేర్పాట్లు గావించి ప్రజలకు కలుగు కష్టములు నివారింతురుగాక.

వర్షాలు

ఈమాసము నెలలో జరుగవలసిన ప్రారంభమునకు [illegible] కాని యిప్పుడు ఆషాఢ ౧౫ వ తేదీకి జరుగుచున్నట్లు తెలియుచున్నది

గ్రామసమాచారములు

హనుమకొండ

(ఒక విలేఖరి)

హనుమకొండ హైస్కూలు ౨౦ తరగతులలో నుండి కాలేజి చేయబడినది. ఇందుగూర్చి విద్యాశాఖాధ్యక్షుల అభినందించుటకు జూలై ౨౨వ తేది హైస్కూల్ భవనమున సభ జరిగినది. హనుమకొండ మట్టెవాడ ప్రాయులను స్థానిక ఉద్యోగులును యిందు పాల్గొనిరి. ప్రదేశము దీపముల చేతను ఇతర అలంకారముల చేతను, చూచుటకు బహుసుందరముగ నుండెను. ౭ గంటలకు సభ్యాల మహారాజు బహాదురు విచ్చేసిరి రామ కోటేశ్వరరావు పంతులుగారు సన్మానపత్రము చదివిరి. కాలేజి స్థాపనగూర్చి నిరంతరము కృషిసలిపినవారును, ప్రశాంత విద్యాశాఖ మొహతెమిమ్ములును నగు సయ్యదు జాబ్ రాలి సా|| హైస్కూలు సంరక్షణ పొరుల విద్యాభివృద్ధిగూర్చి గత రెండుసంవత్సరములు వారు ప్రభుత్వమున విద్యార్థి వేతనములిచ్చిన విషయమును గూర్చియు ముచ్చటించిరి. సభ్యాలుగారికి కృతజ్ఞత తెలిపిరి. హైస్కూలు ప్రధానోపాధ్యాయులను, ఇతర యుపాధ్యాయుల కృషిని ప్రశంసించిరి. అనంతరము సభ్యాలుగారు కృతజ్ఞత తెలుపుచు ఉస్మానియా విశ్వవిద్యాలయోద్దేశమును, మాతృభాష ద్వారా బోధించు విధమును, జనానా ఆదర్శములను, తెలిపిరి. కృతజ్ఞతానంతర మీసభ ముగిసెను.

శ్రీ ఉస్మానియా తెనుగు గ్రంథాలయము

మంథెన

ఈ నిలయపు చతుర్థ వార్షికోత్సవము ప్రథమ శ్రావణశు|| ౧౪ (౨౬–౧౧–౩౫ ఫ) శుక్రవారమునాడు సాయంత్రము రెండు గంటలకు జరుపబడును. భాషాభిమాను లెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

ఇట్లు విధేయుడు,

కృష్ణయ్య అవధాని

కార్యదర్శి.

పాముకుంట

(ప్రత్యేక విలేఖరి)

ఇది అలిజనాబు మహమ్మదు నాఫీజుల్లా సాహెబుగారి జాగీరు. వీరు సుమారు రెండు నెలల క్రింద కీర్తిశేషులైరి. వీరికి పుత్ర సంతానము లేదు కోర్టుఆఫ్ వార్డ్సు క్రింద అగునని రైతులు భయపడుచుండిరి, కాని జాగీర్దారుగారి పెద్దకుమారులు ముంతెజంగా నియమింపబడిరి. వారివిచారణ జరుగుచున్నట్లు తెలియుచున్నది.

వైశాఖము మూడునెలల క్రింద ప్రారంభమయి యిప్పుడు ముగియవచ్చినది. ఇప్పుడు తినక్కు జరుగుచున్నది. ఆడువారు నాట్లు [illegible] మునిగియున్నారు.

ఇచట [illegible] జరుగుచున్నవి. [illegible] జరుగకపోవుట.

హాస్యలత

తండ్రి—నేను నిన్నెంతసేపు కొట్టినను [illegible] తెలియునా?
కొడుకు—నేను చిన్నవాడనని కొట్టినావు.

[illegible]

భార్య—(భర్తతో) నేను పొరుగువారింటికి [illegible] బయటకు [illegible]
భర్త—[illegible] నిన్ను [illegible] పోవుదునను.

జీతము

యజమాని—[illegible] ఎంత జీతమియ్యవలెను
నౌకరు—ఇష్టమైన జీతము కావలెను.

యజమాని—[illegible] పనిచేయుటకు [illegible]
నౌకరు—పని తెలియనప్పుడు చాల [illegible] [illegible] పలకవచ్చును. [illegible] [illegible] [illegible]

[illegible]

బాటసారి—(పండ్లవానితో) [illegible] [illegible] ఏమి [illegible] [illegible]
పండ్లవాడు—ఒక రూపాయకు [illegible] [illegible] మాత్రమే [illegible]
బాటసారి—[illegible] మాత్రమే [illegible] [illegible]. నేను [illegible]

ఒక జంతుశాస్త్ర పండితుడు యొకనాటి విద్యాలయమునకు [illegible] చేతి సంచిలో విశ్రాంతి సమయమున దినుటకొరకు ఫలహారమును, మరియొక చేతి సంచిలో విద్యార్థులకు [illegible] చూపుటకు గాను కొన్ని కప్పలను గట్టుకొని, విద్యాలయమునకు వచ్చెను. విశ్రాంతి సమయమున తాను తెచ్చుకొనిన ఫలహారమును తినెను. తరువాత క్లాసులోనికి పోయి, విద్యార్థులకు తాను తెచ్చిన కప్పలను చూపుటకుగాను [illegible] విప్పెను. అందు ఫలహారముండెను. „అయ్యో! ఫలహారమునకు బదులు కప్పలను దింటినిగదా" అని యాతడు చింతిల్లెను.

ఒక శ్రీవైష్ణవుడు తప్పత్రాగి యొక పారాయి దుకాణము చెంతబడి యుండెను. ఒకడాతనితో „అయ్యో! మీవంటి తెలిసినవారే యిటుల కల్లు సారాయి త్రాగిన, ఇక మన దేశమెటుల బాగుపడును" అని పలికెను. అందుకాతడు „మహాపురుషుల నింద్రించిన పాపము గలుగును" అని బదులు చెప్పెను. అయ్యో! మన దేశపు మహాపురుషులకిట్టి దుర్గతి [illegible].

తండ్రి [illegible] [illegible] [illegible] గూర్చి [illegible] గోలకొండ పత్రిక [illegible] [illegible]. ఇంతలో యాతని వాలు [illegible] [illegible] ఏచ్చియిటుల బలికెను, „నాన్నా! [illegible] [illegible] నాకు [illegible] [illegible] మాయమ్మ చాల మంచిదికాని [illegible] [illegible] విధము తెలియదు." తండ్రి „అదేమన్నా" యని యడిగెను. అందుకు వాడిట్లనియె „[illegible] పండుకొని [illegible] [illegible] బెట్టును. నేను నిద్దురబోవుచుండగా నన్ను [illegible] లేపును" అని ప్రత్యుత్తరమిచ్చెను.

తండ్రి బాలునితో [illegible] [illegible] చెప్పెను. ఆ బాలుడు [illegible] [illegible] తండ్రి [illegible] [illegible] [illegible] అని పలికెను.
ఈ విషయమున మన దేశీయులకు [illegible] [illegible] [illegible].

ఒకడు—అయ్యో! వార్తా పత్రికలు [illegible] [illegible] [illegible]?
పత్రిక సంపాదకుడు—[illegible] గట్టుటకు [illegible] [illegible] కావలసివచ్చె [illegible].

సప్తమ: [illegible]

ముద్దుపాట

(తెలుగు)

[illegible] శ్రీము, హాస్యరస ప్రధానమునట్టి [illegible], [illegible] [illegible] ఒక దేవవృక్షం. ఒక దేవవృక్షం. ఒక దేవవృక్షం. మీరు [illegible] [illegible]. భోజనము [illegible] [illegible]. [illegible] ఇదివరకు ప్రకటితమైయుండలేదు. ఒక పుస్తకము [illegible] [illegible] పోస్టు [illegible] [illegible]. వి. పి. లు [illegible]

వ్యాసు బుక్ డిపో
జార్జి టౌను మద్రాసు.

అద్భుతమైన జర్మనీ ఎలక్ట్రిక దీపము

దీనిని మేజమీదను, గోడలోను, పెట్టవచ్చును. రాత్రి లో పడకనుండి యీ దారము (Wire) యొక్క సహాయముచే వెలిగించుకొనవచ్చును, నిలుపుకొనను, వసతియైనది. గాలి కొట్టినను గూడ దీపముపోదు. పండుగ దినములలో దీనిని వెలిగించిన యెడల అవిషయము చూచుటకు జనులు గుంపులుగా జేరుదురు.

బ్యాటరీతో లైటు ధర రు॥ ౬—౮—౦ తపాలు ఖర్చు రు॥ ౦—౧౨—౦

కనాడియన్ వాచ్ పేపుల్,
జార్జిటౌను, మద్రాసు.

రెడ్డిబోర్డింగునకు విరాళములు

చెల్లించినవారు

మ॥ రా॥ శ్రీ	[illegible] [illegible] రెడ్డిగారు, తాలూకా [illegible] [illegible] [illegible] [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ వరంగల్	రు॥ [illegible]
,,	[illegible] [illegible], [illegible] [illegible] [illegible] తా॥ వరంగల్	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] [illegible] తా॥	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] తా॥ [illegible]	[illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
,,	[illegible] [illegible] గారు [illegible] తా॥ [illegible]	రు॥ [illegible]
	మొత్తము రూపాయిలు	[illegible]

రెడ్డి బోర్డింగునకు తోడ్పడిన పై మహా పురుషులకు కృతజ్ఞతా వందనములు. సంఘాభిమానులు పై వారివలె తోడ్పడ ప్రార్థితులు. పై చందాలు ప్రోగుచేసిన బోర్డింగు ప్రతినిధియగు యిప్పుడి కృష్ణారెడ్డిగారు మిక్కిలి ప్రశంసనీయులు.

కార్యదర్శి రెడ్డిబోర్డింగు.

కిరాయకివ్వబడును

ఇంపీరియల్ పోస్టు ఆఫీసు లేనులో నున్న ౯౩౮ (A) నంబరు గల గృహము అద్దెకివ్వబడును. పెద్ద కుటుంబముల వారికి తగినది. వివరములకు రెడ్డిబోర్డింగు సెక్రెటరీకి వ్రాసికొనుడు.

బహిరంగ లేఖ

రెసిడెన్సి బజారులో హిందూ మహాశయుల దస్కతులతో ఈ క్రింది వారికి రిజిస్టరీ ద్వారా పంపబడినది.

మ. రా. శ్రీరామారావు వకీలు హైకోర్టు, వరంగల్లు. శ్రీమతి రాజమ్మ (శ్రీ శే. వెంకటరాజేశ్వరరావు దేశముఖు గారి భార్య పెద్దపల్లి) గార్ల సముఖమునకు.

ఆర్యా!

హైద్రాబాదులోని హిందూ సంఘ సభ్యులము క్రింది ప్రశ్నలకు తృప్తికరముగ ప్రత్యుత్తరము గోరుచున్నాము.

(౧) మీరే మతమవలంబించినవారు. హిందువులా? ముసల్మానులా?

(౨) ఇస్లాము మతమునకు జెందినవారయినచో హిందు మత చర్యలు జేయుట వానిననుసరించు పాల్గొనుట, హిందువుల పవిత్ర దేవాలయములలో ప్రవేశించుచుండుట, యనేగా హిందూసంఘమును అగౌరవపరచుట గదా! ఇది యెంతవరకు సరియయినది?

(౩) హిందూ ధర్మమునకు చాటున ఇస్లాము మతమునవలంబించి యుండుటయు, బహిరంగముగ మతము మార్చుకొనక మిమ్ము హిందూ ధర్మమును, ఇస్లాంమతమును, ఈ రీతి నిందాస్పదముగా జేయుట మీకు పరిహార్యమని తోచదా?

(౪) మీ (శ్రీరామరావు గారి) మామగారగు వెంకటరాజేశ్వరరావు గారును (వారికి ఇస్లాము నామమున పెట్టబడిన పేరు తెలియనందున ఇట్లువ్రాయవలసివచ్చినది.) జన్మను, యజ్ఞోపవీతమునుధరించి యుండగా వారి సమాధి ముసల్మానుల కప్పగించుటమీరెంత వరకొప్పుకొనెదరు?

(౫) మీ అత్తగారును, బంధువులును, అతడు పెద్దగిరి రఘునాధరావు గారును చనిపోయినప్పుడేమి జరిగినది? వారి శవము విషయమున ఏట్టి చర్య జరిగినది?

(౬) ఈ రాష్ట్రమునందు అధికారయుతానిశ్చయమును గూర్చియేమియు గావించియుండిరి.

(౭) మీరావిషయము తెలిసికొని యుండియు, ఇట్టి చర్య చేయుట, యెంతవరకు తగియున్నది

(౮) మీకు ఇస్లాము మతము ఇష్టమున్నచో, ఇస్లాము మతము స్వీకరించక మీ పూర్వుల ధర్మమునకును, ఇస్లామునకును ద్రోహము గావించుట సరియగునా?

(౯) మతమును, దాని స్వీకరించుటయును, మనస్సాక్షికి సంబంధించిన విషయమని మీ అనుచరులు చెప్పుదురు. మీకు అసలు మనస్సాక్షి యనునది కలదా అని మేము తెలిసికొన గోరుచున్నాము.

(౧౦) ఉన్నచో యేమని చెప్పెదరు!

(౧౧) మీరు చనిపోయిన వారి [రాజేశ్వరరావు గారి] అంత్యకర్మ హిందూబ్రాహ్మణ విధిననుసరించి చేయదలంచినట్లు తెలియవచ్చినది ఇది యెంతవరకు సరియైన పద్ధతి?

(౧౨) కర్మ యెవరు చేయుదురు. మృతుని మనుమలా? కోడలా?

(౧౩) ముల్లాను ద్వారా చేయించినచో అట్టి ముల్లా రెవరుందురు?

(౧౪) ముసల్మానులీవిషయము నంగీకరించిరా?

(౧౫) మీరీ రీతి చేసిన మృతుని ఆత్మకు [ఇది ప్రళయ కాలమువరకు గోరీయందే పూడ్చబడియుండును] ఏ విధముగు పాపము, లేక పుణ్యము కలుగును?

(౧౬) దీనివలన ఇస్లాము మతమును, అగౌరవ పరచినట్లు కాదా?

(౧౭) మహమ్మదీయ సోదరులీ కార్యమునకై మిమ్ము జాతి పరిరక్షించెదరా?

(౧౮) మీరు మీ అంత్యకాలము గూర్చి యేమి యేర్పాటులు గావించియున్నారు?

(౧౯) మీరు బహిరంగముగ ఇస్లాము మతము స్వీకరించి ఈ అగౌరవమునుండి మిమ్మును హిందూ మతమును రక్షించుట బాగుగనుండదా

(౨౦) మృతుడు చనిపోవుటకు పూర్వము తన శవమును హిందూ మతరు ప్రకారము దహనము చేయవలయునని మరణ శాసనము వ్రాసియుంచెనని వినుచున్నాము. ఇది యెంతవరకు నిజము?

ప్రతి మనుజుడు తన అంతరాత్మయొక్క ప్రేరణ ప్రకారము కార్యములు చేయుటకు స్వతంత్రుడైయున్నాడు. కాని నమ్మకములు ఆచరణ విరుద్ధముగ నున్నచో, ఈద్వివిధ జీవితము వలన సంఘమునకు బాధ్యమగుచున్నప్పుడు అట్టి సంఘసభ్యులు తమ సంబంధమున్నంతవరకు తమ స్థితిని స్పష్టపరచుకొనుటకును సంఘము వారిలో కలిగిన దురభిప్రాయమును తొలగించుటకై పట్టుపట్టుటకును హక్కు కలిగియున్నారు. ఈ అభిప్రాయముతో మాత్రమే ఈ ప్రశ్నలు వేయుచున్నాము. తాము వీనికి తృప్తికరముగు జవాబులు చెప్పి సంఘమును, హిందూ ధర్మమును, కృతజ్ఞతముగా జేయుదురని నమ్ముచున్నాము.

ఇట్లు

డాక్టరు మానెక్.	ముత్తుల నరసింహారావు
పాండురంగ జోషి	గాంజీ రంగరావు
బి. ఏ. ఎల్ ఎల్. బి.	డాక్టరు పాటణాకరు,
బి. రామకిషన్‌రావు	వెంకటేశవారు.

సులోచనములు.



మిమ్ము శ్రీ రాయల్ ఆప్టికల్ కంపెనీ, సికింద్రాబాదు.

"విలియమ్స్ కంపెనీ"

ఏజంటు — గోపలదాసు మూర్తి

రిజిష్టరు చేయబడిన

కామినియా నూనె.

పోస్టు ఏజంట్లు —

ఇంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ



టమాటో

ఎం ఆర్ సిద్ధరామయ్య ఎఫ్ ఆర్ ఎచ్ ఎస్ (లండన్)

సికింద్రాబాదు

విడిలు

తెనుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ పీఠిక	,,	0-1-0
పాటలు (చిత్రకథలు)	,,	1-0-0

BALINATH & Co.,
Residency Bazars,
Hyderabad Dn.

All electrical works done by expert electricians.

Wiring Contractors.

Rewinding A.C. & D.C. Motor Ceiling Fans, Motor Cars Dynamo Armatures, Wiring for any make of cars.

Batteries charging day and night, Batteries repairs undertaken and also replacing plates and separators.

Motor repairing, Overhauling and painting are also undertaken.

WE STOCK

Royal Card tyres and tubes at best discounts.

We earnestly solicite your enquiries especially for articles mentioned on these sides.

We undertake to satisfy you.

రబ్బరు స్టాంపులు

హైదరాబాదు.

DeChane's
STYLE HOME DISPENSARY
Cost Rs 1-8-0 Only
Manufacturers
P. P. RAJ & CO.,
HYDERABAD (DECCAN)

డీ షేన్ గారి గృహౌషధశాల

పి. పి. రాజ్ అండు కో.

నెం. ... స్టేషన్ రోడు, నాంపల్లి హైదరాబాదు (దక్కన్)

జాతకములు

ఆగతానాగతములు

అనుభవము మీదనే తెలియగలదు.

పండిత జ్యోతిష ...

సికింద్రాబాదు.

ప్రభుత్వావసరములు పూర్తి జేయును.

ప్రపంచమునందున్న సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్సు టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని దీనికే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియున్ను, తక్కువ వ్యయమునకే వినియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలియు కోరువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౬

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golconda Press, Troop Bazaar, Hyderabad, Dn.